**Eenadu**

# కానిస్టేబుల్, జైలువార్డరు ఉద్యోగాలకు రాత పరీక్ష నవంబరు 6న

- కమ్యూనికేషన్స్ ఎస్సై, కానిస్టేబుల్, ఎఫ్‌పీబీ ఏఎస్సై ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు
- సవరణ ప్రకటనలు విడుదల చేసిన నియామక మండలి

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 4,548 పోలీసు కానిస్టేబుళ్లు, జైలు వార్డర్ల ఉద్యోగాల భర్తీ కోసం అక్టోబరు 16న నిర్వహించాల్సిన ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ)ను నవంబరు 6కు మార్చారు. ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఈ మేరకు ఏపీ పోలీసు నియామక మండలి జులై 22న విడుదల చేసిన ప్రకటనకు ఆదివారం సవరణ ప్రకటన జారీ చేసింది. ఈ ఉద్యోగాలకు ప్రభుత్వం వయోపరిమితి పెంచడంతో, దరఖాస్తు గడువును ఈ నెల 21 వరకూ పొడిగించారు. ఈ నేపథ్యంలోనే ప్రాథమిక రాత పరీక్ష తేదీని కూడా మార్చారు. పోలీసు కమ్యూనికేషన్స్ విభాగంలో (మిగతా 2లో)

కానిస్టేబుల్, జైలువార్డరు ఉద్యోగాలకు

# రాత పరీక్ష నవంబరు 6న

(మొదటి పేజీ తరువాయి)

కానిస్టేబుల్ పోస్టులకు ఆగస్టు 27న జారీ చేసిన ప్రకటన, ఇదే విభాగంలో ఎస్సై, వేలిముద్రల విభాగం (ఎఫ్‌పీబీ)లో ఏఎస్సై పోస్టుల భర్తీకి ఆగస్టు 24న జారీ చేసిన ప్రకటనలకు సైతం నియామక మండలి సవరణ ప్రకటనలను ఆదివారం విడుదల చేసింది. ప్రభుత్వం నుంచి వయోపరిమితి పెంపు ఉత్తర్వులు వెలువడటంతో ఆ మేరకు సవరణ ప్రకటనలో ఆ వివరాలను ప్రస్తావించింది. సవరణ ప్రకటన ప్రకారం ఆయా ఉద్యోగాలకు వయోపరిమితి అర్హత వివరాలు ఇలా ఉన్నాయి.

**పోస్టులు సవరణ ప్రకటన ప్రకారం వయోపరిమితి అర్హత**

| | జనరల్ అభ్యర్థులకు | బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు |
|---|---|---|
| కానిస్టేబుల్ (కమ్యూనికేషన్స్) | 18-24 సంవత్సరాల మధ్య | 18-29 సంవత్సరాల మధ్య |
| ఎస్సై (కమ్యూనికేషన్స్) | 21-27 " | 21-32 " |
| ఏఎస్సై (ఎఫ్‌పీబీ) | 21-27 " | 21-32 " |

- కమ్యూనికేషన్స్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే జనరల్ విభాగం హోంగార్డు అభ్యర్థులకు 18-32 ఏళ్ల మధ్య వయోపరిమితి ఉండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన హోంగార్డు అభ్యర్థులకు 18-37 ఏళ్ల వయోపరిమితి నిర్దేశించారు.